'పేద రెడ్ల సమస్యలు పరిష్కరించాలి'

దామెర, అక్టోబర్ 15 : మండలంలోని రెడ్డి కులస్తులు ఆదివారం గజ్వేల్‌లో జరిగే బహిరంగ సభకు వాహనాల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు కేతిపల్లి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేద రెడ్ల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. పేద రెడ్లను గుర్తించడమే కాకుండా వారి పిల్లల భవిష్యత్‌ను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మన్నెం ఇంద్రారెడ్డి, కొండి మాధవరెడ్డి,, రాజిరెడ్డి, గొంది సందీప్‌రెడ్డి, కునాటి సునీల్ రెడ్డి, కాంతాల రవీందర్ రెడ్డి, సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'విత్తన దుకాణం ఎదుట రైతుల నిరసన'

పరకాల, అక్టోబర్ 15 : విత్తనాలు నాటి 50రోజులు గడుస్తున్నా మొక్కల ఎదుగుల లేదని ఆరోపిస్తూ నడికూడ మండల కేంద్రానికి చెందిన పలువురు రైతులు పట్టణంలోని విత్తన దుకాణం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ పట్టణంలోని అయ్యప్ప విత్తన దుకాణంలో ఓ కంపెనీకి చెందిన మిరప విత్తనాలు కొనుగోలు చేసి విత్తినట్లు తెలిపారు. విత్తనాలు విత్తి 50-60రోజులు గడుస్తున్నా మొక్కలో ఎదుగుదల లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లి వేరు వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదని, పిల్ల వేరుతో మొక్కలు బతికే ఉన్నా ఎదుగుదల లేక తీవ్రనష్టం వాటిల్లిందన్నారు. మండల కేంద్ర వ్యాప్తంగా సుమారు 180ఎకరాలు సాగు చేసినట్లు తెలిపారు. పలుమార్లు దుకాణం వద్దకు రాగా గుమస్తాను పంపి చేతులు దులుపుకున్నారని తెలిపారు. ఇప్పటివరకు కంపెనీ వారు రాలేదని, ఎన్నిసార్లు ఫోన్ చేసినా తమను పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా సదరు విత్తన షాపు యజమాని కంపెనీ ప్రతినిధులను పిలిపించి తమ పంటలను పరిశీలించే విధంగా కృషి చేయడంతోపాటు తమకు నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కొక్కిరాల శ్రీధర్‌రావు, ఊర శ్రీనివాస, రాము, ఊర సతీశ్‌రావు, కొక్కరాల ప్రకాశ్‌రావు, కొక్కిరాల శ్రీనాథరావు, కిరణ్, రవీందర్‌రావు, సుమన్, మొర్రి అయిలయ్య, వేణు, కుమార్, రాజారం పాల్గొన్నారు.

'అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి'

పరకాల, అక్టోబర్ 15: మాజీ రాష్ట్రపతి, భారతరత్న అవార్డు గ్రహీత ఏపీజే అబ్దుల్ కలాంను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను అన్నారు. బీఆర్ఎస్ పట్టణశాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని అమరధామంలో కలాం జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ అబ్దుల్ కలాం పేద కుటుంబంలో జన్మించి చిన్ననాటి నుంచే కష్టపడి చదువుకుని మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియాగా నిలిచాడన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, ఏకు రాజు, బీఆర్ఎస్ నాయకులు మార్క రఘుపతి, మంచగిరి శ్రీనివాస్, నక్క చిరంజీవి, బొట్ల నరేశ్, బండి వెంకటేశ్, ఏకు రఘుపతి, బొచ్చు జెమిని, శ్రీనివాస్, దుప్పటి సుజయ్‌రానా, రత్న రామకృష్ణ, సంపత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దామెరలో బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

ఆత్మకూరులోని పోచమ్మ సెంటర్‌లో పటాకులు కాల్చుతున్న బీఆర్ఎస్ నాయకులు

మేనిఫెస్టోపై బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

పటాకులు కాల్చి స్వీట్లు పంచిన నాయకులు

దామెర, అక్టోబర్ 15 : మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ మేనిఫెస్టో ప్రకటించడంపై బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ పటాకులు కాల్చి, స్వీట్లు పంచి సంబురాలు చేసుకున్నారు. సౌభాగ్యలక్ష్మి పేరుతో మహిళలకు నెలకు రూ.3వేలు ఇవ్వ డం, పెన్షన్లు, రైతుబంధు పెంపు, ప్రతి ఒక్కరికీ రూ.5లక్షల భీమా, ఇంటిస్థలాల కేటాయింపు, రూ.400కే గ్యాస్ సిలిండర్ వంటి సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతాయని ఎంపీపీ కాగితాల శంకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గండు రామకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, ఎంపీటీసీ గోవిందు సంధ్యాఅశోక్, మండల కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్‌అక్తర్, పీఏసీఎస్ డైరెక్టర్స్ గుండా చంద్రమోహన్, దుబాసి అనీల్, బాబురావు, మాజీ సర్పంచ్ పున్నం సంపత్, దామెరుప్పుల శంకర్, మాజీ ఎంపీటీసీ గండు సుదర్శన్, మాజీ ఏఎంసీ వైస్‌చైర్మన్ దాడి మల్లయ్య, మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మెంతుల రాజు, కుక్క అనీల్, పుల్యాల రఘుపతిరెడ్డి, బత్తిని రాజుయాదవ్, వేల్పుల ప్రసాద్, గరిగె కృష్ణమూర్తి, ఈశ్వర్ పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు, అక్టోబర్ 15 : బీఆర్ఎస్ మేనిఫెస్టోను బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, సీఎం కేసీఆర్ విడుదల చేసిన సందర్భంగా మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం బీఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ రవీందర్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, రేవూరి సుధాకర్‌రెడ్డి, మండల సమన్వయ కమిటీ సభ్యులు కాంతాల కేశవరెడ్డి, బొల్లాబోయిన రవియాదవ్, ఆత్మకూరు టౌన్ అధ్యక్షుడు పాపని రవీందర్, బీఆర్ఎస్ నాయకులు బాషబోయిన పైడి, బాషబోయిన రాజు, బైగాని రాజేందర్, నరేందర్, జంగా రవి, నాగెల్లి రాజు పాల్గొన్నారు.

పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది

బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి జ్యోతి

బతుకమ్మతో చల్లా జ్యోతి

గీసుగొండ, అక్టోబర్ 15 : పూలనే దేవతా ప్రతిరూపాలుగా బతుకమ్మల రూపంలో పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ ప్రజలదని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి అన్నారు. ఆదివారం రాత్రి మండలంలోని కొమ్మాల గ్రామంలోని శివాలయంలో రెండో రోజు బతుకమ్మ ఉత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె గ్రామ సర్పంచు వీరాటి కవితారవీందర్‌రెడ్డి ఇంట్లో బతుకమ్మలను పేర్చి అక్కడి నుంచి బతుకమ్మలతో స్థానిక మహిళలతో కలిసి శివాలయానికి చేరుకున్నారు. స్థానిక మహిళలతో కలిసి కోలాటాలు, బతుకమ్మ నృత్యాలు చేస్తూ ఆడిపాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలను తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పోలీసు ధర్మారావు, వైస్ ఎంపీపీ రడం శ్రావ్య, మండల పార్టీ అధ్యక్షుడు వీరగోని రాజు కుమార్, కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు మక్కెన అశ్వినీ, వాంకుడోత్ రజిత, డోలి రాధాబాయి, అంకతి నాగేశ్వర్‌రావు, మహిళా నాయకులు కొండా రాధ, నాగరాణి, మహిళలు పాల్గొన్నారు.

ఊరుగొండలో రైతుల సమావేశం

దామెర, అక్టోబర్ 15 : మండలంలోని ఊరుగొండలో నేషనల్ గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో భూములు కోల్పోతున్న దామెర, పరకాల మండలాలకు చెందిన బాధిత రైతులు ఆదివారం సమావేశమయ్యారు. విజయవాడ-నాగపూర్ వరకు నిర్మించే గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం వలన తాము భూములను కోల్పోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. భూములను ఇవ్వబోమని, హైవే రూట్‌మ్యాప్‌ను ఉపసంహరించుకోవాలన్నారు.

ప్రయాణికులను క్షేమంగా గమ్యం చేరవేయాలి

100 రోజుల గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్ ప్రారంభించిన ఈడీ వినోద్‌కుమార్

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 15 : వరంగల్ రీజియన్‌లోని ఆర్టీసీ ఉద్యోగులందరూ దసరా, దీపావళి, క్రిస్టమస్, సంక్రాంతి పండుగల సందర్భంగా ప్రయాణికులందరినీ క్షేమంగా వారి గమ్యానికి చేరవేయాలని కరీంనగర్ ఈడీ వినోద్‌కుమార్ సూచించారు. ఆదివారం ఆర్టీసీ వరంగల్-2 డిపోలో ఆయన ఆర్ఎం శ్రీలత, ఉద్యోగులతో కలిసి వందరోజుల గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్‌ని జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈడీ వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ఆదేశానుసారం 100రోజుల గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్ ఈనెల 15నుంచి జనవరి 22 వరకు ప్రారంభించినట్లు చెప్పారు. ఈ ఛాలెంజ్‌లో వరంగల్ రీజియన్ ముందుండాలని సూచించారు. కార్యక్రమంలో వరంగల్ రీజనల్ మేనేజర్ జే శ్రీలతతో పాటు డిప్యూటీ ఆర్ఎంలు కే భానుకిరణ్, జీ మాధవరావు, ఈడీ సెక్రటరీ యుగంధర్‌రెడ్డి, వరంగల్-2 డీఎం జీ సురేశ్ పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి'

సంగెం, అక్టోబర్ 15 : శీతాకాల పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లుపెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కట్ల రాజశేఖర్ మాదిగ డిమాండ్ చేశారు. మాదిగ ఉపకులాలను చైతన్యం పరిచేందుకు చేపట్టిన మాదిగల విశ్వరూప మహాపాదయాత్ర 5వ రోజు సంగెం మండల కేంద్రానికి ఆదివారం చేరుకుంది. ఈ సందర్భంగా వారికి ఎమ్మార్పీఎస్ నాయకులు స్వాగతం పలికారు. మండల కేంద్రలోని అంబేద్కర్ విగ్రహానికి కట్ల రాజశేఖర్ మాదిగ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవంబర్ 7న నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభకు లక్షలాదిగా తరలిరావాలని కోరారు. మంద రాజుమాదిగ, చాతాళ్ల రమేశ్‌మాదిగ, ఇసంపెల్లి రాజు, పూర్ణయ్య, మెట్టుపెల్లి రమేశ్ పాల్గొన్నారు.

వేయిస్తంభాల ఆలయంలో దేవీశరన్నవరాత్రోత్సవాలు

హనుమకొండ చౌరస్తా/హనుమకొండ/కాజీపేట, అక్టోబర్ 15 : చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరాలయంలో దేవీశరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా ప్రారంభించారు. ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారిని బాలా త్రిపురసుందరీగా అలంకరించినట్లు ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో ఉత్సవ విగ్రహదాత పల్లం రమేశ్ దంపతులు పూజాకైంకర్యాల దాత పింగిళి ప్రేమేందర్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు. వేలాదిగా భక్తులు పాల్గొన్నారు. సాయంకాలం సమయంలో మామిడాల రమేశ్ దంపతుల సౌజన్యంతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదాన సేవలో సేవాసమితి సభ్యులు కోణ శ్రీకర్, గండ్రాతి రాజు, పులి రజినీకాంత్, గాయత్రిదేవి, హర్షవర్ధన్ సేవలందించారు. కార్యక్రమంలో అర్చకులు గంగు మణికంఠశర్మ, ప్రణవ్, సందీప్, గోధుల ప్రేమ్‌కుమార్, సిబ్బంది రామకృష్ణ, రంజిత్ పాల్గొన్నారు. ఆలయ ఈవో వెంకటయ్య ఆధ్వర్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. హనుమకొండ పద్మాక్షి కాలనీలోని శ్రీ హనుమద్గిరి పద్మాక్షి ఆలయంలో అమ్మవారు శైలపుత్రి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కాజీపేటలోని పంచముఖాంజనేయస్వామి, శ్వేతార్క మూల గణపతి ఆలయం, శ్రీ భ్రమరాంభిక మల్లికార్జున స్వామి ఆలయంలో శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.

కొలువుదీరిన అమ్మవారు

వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు షురూ

పరకాల/శాయంపేట/ఆత్మకూరు/సంగెం/, అక్టోబర్ 15 : గ్రామాల్లో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామాల్లో దుర్గామాత అమ్మవారు కొలువుదీరారు. అమ్మవారి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొచ్చి మండపాల్లో ప్రతిష్ఠించారు. తొమ్మిది రోజులపాటు రోజుకో అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. శాయంపేటలో ఎస్వీటీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపంలో స్థానిక శ్రీమత్స్యగిరిస్వామి దేవస్థానట్రస్టు బోర్డు చైర్మన్ సామల భిక్షపతి దంపతులు అమ్మవారి విగ్రహాన్ని బహూకరించారు. దీంతో డప్పుచప్పుళ్ల మధ్య అమ్మవారిని ఊరేగింపుగా తీసుకొచ్చి ప్రతిష్ఠించారు. శాయంపేటలోని శ్రీవేంకటేశ్వర శివ మార్కండేయ స్వామి ఆలయంలో దుర్గాదేవి విగ్రహాన్ని వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు లెక్కల జలందర్‌రెడ్డి దంపతులు బహూకరించగా, ఆలయ అర్చకులు మార్తా రాజ్‌కుమార్ ప్రత్యేక పూజలు చేసి విగ్రహ ప్రతిష్ఠించారు. అనంతరం అమ్మవారిని బాలా త్రిపుర సుందరి దేవిగా అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్యప్రకాశ్, భక్తులు పాల్గొన్నారు. పరకాల పట్టణంలోని శ్రీ భవానీ కుంకుమేశ్వర ఆలయంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శైవాగమ పండితుడు కోమాళ్లపల్లి సంతప్‌కుమార్‌శర్మ ప్రత్యేక పూజలు చేశారు. బాలత్రిపుర సుందరిగా దర్శనమిచ్చారు. ఆలయ వంశానుగత అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణశర్మ, ఈవో వెంకటయ్య, ఆలయ ధర్మకర్తలు, పలువురు భక్తులు పాల్గొన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని పోచమ్మ సెంటర్‌లో శ్రీవేణుగోపాలస్వామి భజన మండలి ఆధ్వర్యంలో అమ్మవారు శైలపుత్రి అవతరణంలో భక్తులకు దర్శనమిచ్చారు. వేద పండితులు అరుట్ల మాధవమూర్తి ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహదాత సర్పంచ్ పర్వతగిరి రాజు మహేశ్వరి దంపతులు పూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భజనమండలి సభ్యులు టింగిళికారు సత్యనారాయణ, పరికిరాల వాసు, మునుకుంట్ల సతీశ్, పాపని రవీందర్, తన్గుల సందీప్, బూర సాయికృష్ణ, నాగబండి శివ ప్రసాద్ పాల్గొన్నారు. సంగెం మండల కేంద్రంలోని సంఘమేశ్వరాలయంలో అమ్మవారు శైల పుత్రి రూపంలో భక్తులకు దర్శనమిచ్చినట్లు అర్చకుడు అప్పె నాగేంద్రశర్మ తెలిపారు. కాట్రపల్లిలో శ్రీ కల్యాణ సీతారామచంద్ర స్వామి దేవాలయం వద్దనున్న మండపలంలో బాల త్రిపుర సుందరీ అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

శాయంపేట : ఆలయంలో కొలువుదీరిన అమ్మవారు,